


## ఎస్ఐ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్/చౌటకూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన నిర్వహించే ఎస్ఐ ప్రీలిమినరీ రాత పరీక్షకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయినట్లు ఎస్పీ రమణకుమార్ శుక్రవారం పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల కోసం 10 పరీక్షా కేంద్రాలను (గీతం ఇంజనీరింగ్ కళాశాల, జెఎన్‌టియు సుల్తాన్‌పూర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాల, పటేల్‌గూడ, అమీన్‌పూర్, సంగారెడ్డిలోని సేయింట్ ఆంథోని జూనియర్ కళాశాల, తారా డిగ్రీ కళాశాల, ఎల్లంకి డిగ్రీ కళాశాలల నందు 10 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 5766 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్లు అందుకున్నారన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటారని, అందుకు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు 1 నిమిషం ఆలస్యమైనా అనుమతించరని గుర్తు చేశారు. పరీక్షల నోడల్ అధికారిగా డిఎస్‌పి రఘు బాధ్యతలు నిర్వహిస్తారన్నారని ఎస్పీ వివరించారు.

## ఘనంగా వరలక్ష్మి పూజలు


సమావేశంలో మాట్లాడుతున్న రామ్‌రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలో కొనసాగుతున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మి పూజలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం సంగారెడ్డి జిల్లా ఉపన్యాసకులు రామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ వరలక్ష్మి పూజల, వ్రతాల మహోత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో 100మంఆఇ మహిళలు పాల్గొని వరలక్ష్మి పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెల్లి వెంకటయ్య, పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్, కార్యదర్శి కొత్తకాపు సుభాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.


సింగూరు ప్రాజెక్టులో పెరుగుతున్న నీటి ఉధృతి దృశ్యం

## సింగూరులో పెరుగుతున్న నీటి ఉధృతి

### -మరో గేటును ఎత్తిన అధికారులు

**పుల్కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టులో గంట గంటలకు నీటి వరద ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు మరో ప్రజెక్టు గేటును శుక్రవారం ఎత్తేశారు. ప్రాజెక్టులోని 10వ గేటును 2 మీటర్లు, 11, 13 గేట్లను 1.5 మీటర్ల పైకి ఎత్తి దిగువకు నీరును విడుదల చేశారు. 19,477 వేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉంగా 29,591 వేల క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లో ఉందని అధికారులు వివరించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి మట్టం 28,776 టిఎంసిల నీరు కాగా పూర్తి స్థాయి నీటి మట్టం 29,917 టిఎం సిలు అని పేర్కొన్నారు. 26,924వేల క్యూసెక్కుల నీరు 10, 11, 12 గేట్ల ద్వారా 2,667 జెన్కో ద్వార దిగువకు వదుతులున్నట్లు ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు.

### సమయానుకూలంగా సింగూరు నీటి విడుదల

సింగూరు ప్రాజెక్టు నుంచి సమయానుకూలంగా నీటిని విడుదల చేయడం జరుగుతుందని తహసీల్దార్ కిష్టయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం, ఉధృతిని అనుసరించి నీటిని విడుదల చేస్తారని, అందుకు నదిలో చేపలు పట్టేందుకు వెళ్లే మత్యకారులు తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందన్నారు. ప్రజెక్టు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ మేరకు టాం–టాం వేయించినట్లు ప్రకటించారు.

## ఎస్ఐ రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ : సీపీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎస్ఐ(సివిల్) ప్రిలిమినరీ రాత పరీక్ష ఈనెల 7న నిర్వహించడం జరుగుతుందని సీపీ ఎన్.శ్వేత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 9 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 4 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్‌నెట్ సెంటర్స్, చుట్టు పక్కల లౌడ్ స్పీకర్లు మూసి వే యాలన్నారు. పరీక్షా సమయానికి 1 గంట ముందే చేరుకోవాలన్నారు. ఇం దూర్ ఇంజనీరింగ్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ఎస్‌ఆర్‌కే కాలేజ్, ప్రతభ డిగ్రీ కాలేజీ, వికాస్ హై స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సీపీ వివరించారు. పరీక్ష సజావుగా నిర్వహించడానికి 3 అడిషనల్ డీసీపీలు, 3 ఏసీపీలు, 8 సీఐలు, 18 ఎస్ఐలు, 172 మంది అధికారులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 9 గంటలకే చేరుకోవాలన్నారు. 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించారని తెలిపారు. ప్రాథమిక పరీక్షకు బయో మెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారని తెలిపారు.కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం 4544 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు వివరించారు.

## కొత్త తరం ఔషధాలపై దృష్టి పెట్టండి

### ఫార్మసివిద్యార్థులకు నోవార్టిస్ డైరెక్టర్ సుబాస్ చంద్ర ఉద్బోధ

**పటాన్‌చెరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మారుతున్న కాలంతో పాటు మనం నిత్యం వాడే ఔషధాలకు కాలం చెల్లిపోతుంది, అందువలన తదుపరి తరం ఔషధాలపై ఫార్మసి విద్యార్థులు దృష్టి సారించాలని హైదరాబాద్‌లోని నోవార్టిస్ గ్లోబల్ డ్రగ్ డెవలప్‌మెంట్ అసోసియేట్ డైరెక్టర్ ఎం సుభాష్ చంద్ర ఉద్బోధించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో "ఫార్మశీ అండ్ ఫార్మాస్యూటికల్ సెన్సెస్" పై శుక్రవారం నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. మనం వినియోగిస్తున్న మాలి క్యూల్ ఔషధాలు త్వరలో కనుమరుగు కానున్నాయని, ఇకమీదట బయోలాజిక్స్, బయోసిమిలర్లు, సెల్–జీన్ థెరపీ, రేడియో మెడిసిన్‌తో వ్యవహరించే అధునాతన యాక్సిలరేటర్ అప్లికేషన్లు, న్యూక్లియర్ మెడిసిన్ వంటివి మనగడలోకి రానున్నట్టు చెప్పారు. ఈ రంగాలోకి ప్రవేశించి, నూతన సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మానవ జీవితం నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుందని, ఆరోగ్యం, వృత్తి, ఆర్థిక నిర్వహణ, ఇతరులతో మన సంబంధాలుగా సుబాస్ అభివర్ణించారు. అధ్యాపకుల కంటే కూడా కెరీర్ మెంటర్లకు ప్రాధాన్యం పెరిగిందని, వారు చేయి పట్టి నడిపించడంతో పాటు దీపపు స్తంభం వలె మార్గదర్శనం చేస్తారని, తల్లిదండ్రుల కంటె విద్యార్థులను బాగా అర్థం చేసుకుంటారని ఆయన చెప్పారు. సాఫ్ట్‌స్కిల్స్ లేక చాలామంది ప్రతిభావంతులైన విద్యార్థుల కూడా ఇంటర్వ్యూ దశలో తిరస్కరణకు గురవుతున్నారని, వాక్చాతుర్యం, ఇతరులతో కలిసి పనిచేయగలగడం, త్వరగా కొత్తవారితో కలిసిపోవడం, నిజాయితీ సమగ్రతలను ప్రతి ఒక్క విద్యార్థీ పెంపొందించుకోవాలన్నారు. విజయం సాధించాలంటే విలువలు, ప్రవర్తనను కాపాడుకోవాలని స్పష్టీకరించారు. అభ్యాసం, ఆత్మవిశ్వాసం లేకుండా ప్రతిభకు అర్థం లేనది నొక్కి చెప్పారు. పోలిక, పోటి, గందరగోళం అనే మూడు అంశాలు విద్యార్థులను అయోమయానికి గురిచేస్తున్నా యన్నారు. జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, మనకుంటూ ఓ గుర్తింపును పొందాలని చెప్పారు. మనలో నిబిడీకృతంగా ఉన్న సామర్థ్యాన్ని కనుగొని, దానిని వెలికితీసే ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సుబాస్ సలహా ఇచ్చారు. నాటో ఫార్మా అసోసియేట్ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి కృష్ణమూర్తి మాట్లాడుతూ, సాంకేతిక అభివృద్ధి చాలా వేగంగా జరుగుతోందని, దానిని ఫార్మా పరిశ్రమలో ఎలా వినియోగించుకోవచ్చో యోచించాలన్నారు. అంతకు ముందు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శివకుమార్ స్వాగతవచనాలతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో ఫార్మాస్యూటిక్స్‌లో దిగ్గజుడిగా పేరొందిన ప్రొఫెసర్ సీవి సుబ్రమణ్యం, జి పుల్లారెడ్డి, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వీరేష్, ఎంఎన్‌ఆర్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డక్టార్ వి అళగరస్వామిలను సత్కరించారు. పరిశోధనా పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు. జంట నగరాల్లోని దాదాపు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, నిర్వాహక కార్యదర్శి కింగ్‌స్టన్ రాజయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## దత్తగిరి ఆశ్రమంలో ఘనంగా రుద్రాభిషేకం

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శ్రావణ మాసం సందర్భంగా మాతృశ్రీ అనసూయమాత, 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ ఆశీస్సులతో శుక్రవారం డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అధ్వర్యంలో శ్రీ దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జి.మాధవరెడ్డి కుటుంబ సభ్యులు రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అన్నదాన కార్యక్రమం, వైదిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, సబ్బులు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వీరేశం, డాక్టర్ శరణప్ప, హనుమాన్లు, దత్తిరెడ్డి, కాశీనాథ్‌పాటిల్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.


మెదక్, సిద్దిపేట కలెక్టరేట్‌ల ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



## ధరలను తగ్గించకపోతే

# ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

**డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి - కలెక్టరేట్‌ల ఎదుట కాంగ్రెస్ నాయకుల ఆందోళనలు**

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు5 ప్రభాతవార్త:** పెంచిన నిత్యావసరాల ధరలను తగ్గించకపోతే ప్రజల చేతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనపై, పేద ప్రజలపై నిత్యావసర ధరలు పెంచినందుకు, ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన వరద బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా నిర్లక్ష్యంగా చేసినందుకు, సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై భారంతో మనుపెన్నడూ లేని విధంగా ధరలు పెంచుకుంటూ ప్రజలకు చెలగాటం ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడలకు నిరసనగా పెంచిన నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి కుటుంబాల రక్తాన్ని తాగుతున్నాయని దుయ్యబట్టారు. వెంటనే పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలని అన్నారు. లేకపోతే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, అలాగే పాడి పశువులు మరణించిన రైతులకు ఆర్థిక సహాయం అందజేసి మళ్లీ పశువులను పెంచే విధంగా ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సుప్రభాతరావు, డీసీసీ అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండారు రాజేశ్వరి, శ్యాంసుందర్, బ్లాక్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్ ఉద్దీన్, మండలాల, పట్టణ అధ్యక్షులు, శ్రీనివాస్, శ్యామ్‌రెడ్డి, శంకర్, ఆంజనేయులుగౌడ్, యాదగిరి, రాజలింగం, శేఖర్, అక్బర్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చీటికి మాటికి ధరలు పెంచడమే పనిగా పెట్టుకున్నాయి తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, బొమ్మల యాదగిరి, గంప మహేందర్‌రావు, అంక్షారెడ్డి, ఎం.డి.ఇమామ్(అత్తు)లు మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోడీ, దెబ్బతీస్తుండగా రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే యేటా లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని తెలిపారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం పడుతుందన్నారు. జిఎస్‌టి పేరిట కేంద్ర ప్రభుత్వ డబ్బులు వసూలు చేసి అదాని, అంబానీలకు అంట్టగడుతున్నారని తెలిపారు. పసి పిల్లలు తాగే పాలపై సైతం కే ంద్రం జీఎస్టీ విధించడం సరికాదన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగభృతి చెల్లిస్తానని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దం లక్ష్మీ, రాములు, బిక్షపతి, స్వప్న, సతీష్‌గౌడ్, భైరి సాయి, రాకేష్‌యాదవ్, గయాసుద్దీన్, ఫయాజ్, అనసుద్దీన్, మున్నా, మధు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి నిర్మలరెడ్డి మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకు అడ్డగోలుగా పెంచుకుంటూ పోతూ పేదల నడ్డి విరిస్తున్నారని మండిపడ్డారు. పేదలను పట్టిపీడిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## స్వాతంత్ర్య స్ఫూర్తి, దేశభక్తిని పెంపొందించేలా

# వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వాతంత్ర్య స్ఫూర్తిని దేశభక్తిని పెంపొందించేలా జిల్లాలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలంలో జిల్లా కలెక్టర్ డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 8వ తేదీ నుంచి 20 వరకు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో నిర్వహించడంపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రజలలో సా ్వతంత్ర్య పూర్తిని పెంపొందించి దేశభక్తి పెరిగేలా జిల్లాలో వివిధ కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది స్వచ్ఛంద సంస్థలనన్నింటిని భాగస్వాములను చేస్తూ షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈనెల 8న సిఎం కెసిఆర్ హైదారాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారని తెలి పారు. 9న జిల్లాలో గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా ఇంటింకి జాతీయ జెండాల పంపిణీ చేయాలన్నారు. ప్లాస్టిక్ జెండాను ఉపయోగించరాదని అన్నారు. 10న వనమహోత్సం కార్యక్రమం నిర్వహించి విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాల యాలు, పల్లె ప్రకృతి వనాలు, ఖాళీ స్థలాలలో మొక్కలను నాటాలని కార్యక్రమా లను అధికారులు పర్యవేక్షించాలన్నారు. 11న పాఠశాల, కళాశాల విద్యార్థులు యువకులచే ఫ్రీడం రన్ నిర్వహించాలన్నారు. 12న జాతీయ సమైక్యతకు చిహ్నంగా నిలిచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించి వృదాశ్రమంలలో రక్షాబంధన్ నిర్వహించాలన్నారు. 13, 14,15,16,17,18,19 తేదీలలో సైతం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 20న జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ మహిళా సంఘాల అధ్వర్యంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి రగిలించేలా రంగోళి కాంపిటీషన్ నిర్వహించాలన్నారు. 12 నుంచి 16 వరకు అన్ని ప్రభుత్వ కార్యాల యాలను విద్యుత్ వెలుగులతో అలంకరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, డాక్టర్ కాశీనాథ్, అనంతరెడ్డి, దేవకీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

# అసంపూర్తి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచన

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. పనుల పూర్తికి సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, పనులు మాత్రం త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రాజర్షిషా, జడ్పి సిఇఓ ఎల్లయ్య, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌రావు, డిపిఓ సురేశ్‌మోహన్, డిఎల్‌పిఓ రాఘవరావు, ఆర్‌డిఓ రమేశ్‌బాబు, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ శరత్



బ్యాంక్ అధికారులు భూముల వేలం ప్రకటన జారీ చేసిన దృశ్యం

## బ్యాంక్ అధికారుల అత్యుత్సాహం

### -కర్షకుల ప్రాణాలతో చెలగాటం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** జిల్లా సహకార బ్యాంక్ అధికారులు కర్షకుల వద్ద నుంచి రుణాలు రాబట్టేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ రుణగ్రహీల గ్రామాల కూడళ్లు, ఇండ్ల, గ్రామ చావడీల వద్ద గోడపత్రికలు ఏర్పాటు చేసి అన్నదాతల పరువు తీయడంతో రైత్నలు పరువు పోయిందని తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పాపన్నపేట జిల్లా సహకార బ్యాంక్ ద్వార మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు గత కొంతకాలం క్రితం స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక రుణాలు తీసుకున్నారు. రైతులు తీసుకున్న రుణాలను చెల్లించాలంటూ బ్యాంక్ మేనేజర్ రైతులపై ఒత్తిడి తేవడంతో ఆపోసోపో చేసి కొంతమేర రుణాలను చెల్లించారు. బ్యాంక్ అధికారులు తమ ఉన్నతాధికారుల మెప్పు కోసం అప్పులు ఉన్న రైతుల వివరాలను ప్రకటిస్తూ గ్రామాల్లో ప్లెక్సీలు, గోడపత్రికలు అంటేశారు. తమ భూములు వేలం వేస్తామంటూ బ్యాంక్ అధికారులు గోడపత్రికలు అంటించడం ఏమిటని రైతులు మనో వేదన చెందుతున్నారు. మిన్పూర్ గ్రామానికి చెందిన ఓ రైతు అధికారుల ప్రకటన చేసి మనోవేదనకు లోనై బిపి పెరగడంతో ఆస్పత్రి పాలయ్యడు. మొదల్లకుంట రైతు ఒకరు తమ పల్లెలో తన పేరుతో బ్యానర్ కట్టడంతో తన పరువు పోయిందని ఆందోళన చెందుతూ తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఇంటికి రాకుండా ఎటో వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుణాల ఉన్న వారి వివరాలను అధికారులు బహిరంగంగా ప్రకటనలు చేస్తూ ప్రకటించడం సమంజసం కాదని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**కంగ్టి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహమును కంగ్టి ఎంపీడీఓ ఎంపీడీఓ ముజఫరొద్దీన్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ ఉన్న పరిసరాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. గత సంవత్సరంలో తడ్కల్ హాస్టల్ నుండి జీపీఏ 10/10 శాతం వచ్చిన విద్యార్థి గురించి, ఇక్కడున్న విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ వసతిగృహంలో సంక్షేమ అధికారి రామప్ప, విద్యార్థులు, బీసీ హాస్టల్ వార్డెన్ పండరిలతో కలిసి భోజనం చేశారు.



ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన డిబిఎఫ్ నాయకులు శంకర్

## రాహుల్‌గాంధీని కలిసిన డిబిఎఫ్ నేత

**మిరుదొడ్డి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటు సభ్యులు రాహుల్‌గాంధీని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ బృందం కలిసి వర్తమాన సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత మూడు రోజులుగా దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామి పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నరేగా సంఘర్ష్ మోర్చా అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష, వివక్ష వైఖరిని పార్లమెంటులో నిలదీయాలని శుక్రవారం రాహుల్‌గాంధీని తన నివాసంలో డిబిఎఫ్ నేత శంకర్ అధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### ముర్రుపాలతో పిల్లలకు ఆరోగ్యం



దుద్దెడ అంగన్‌వాడిలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డలకు ఎంతో శ్రేయస్కారమని సర్పంచ్ అరెపల్లి మహదేవ్ అన్నారు. శుక్రవారం దుద్దెడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ముర్రుపాలు బిడ్డల రోగనిరోధకశక్తిని పెంచుతాయని తెలిపారు. అరునెలల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ శారద, అంగన్‌వాడి టీచర్‌లు బాలలక్ష్మి, కనకలక్ష్మి, కవిత, ఆశా వర్కర్ లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 15 నుంచే

### అక్బర్‌పేట-భూంపల్లి నూతన మండల పరిపాలన ప్రారంభం

**మిరుదొడ్డి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** అక్బర్‌పేట-భూంపల్లి ఎక్స్ రోడ్డు నూతన మండలం ఏర్పాటైన సందర్భంగా సిద్దిపేట ఆర్డీఓ అనంతరెడ్డి, మిరుదొడ్డి తహసీల్దార్‌తో కలిసి సిఎం కెసిఆర్ ప్రభుత్వం అధికారులకు అదేశాలు జారి చేయడంతో తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో పాలన ప్రారంభించడానికి శుక్రవారం భవనాలను పరిశీలించారు. అధికారులకు ఆగస్టు 15లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అర్డీతో పాటు డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, అక్బర్‌పేట సర్పంచ్ స్వరూపబుచ్చయ్య, పాటు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.

### గ్రామపంచాయతీ నూతన భవనానికి స్థల సేకరణ



మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్, సర్పంచ్ తిరుమల్‌రెడ్డి

**మర్కుక్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం స్థల సేకరణలో భాగంగా శుక్రవారం సర్పంచ్ తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి పాండుగౌడ్, సర్పంచ్ తిరుమల్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ భవనం వెనకాల బొడ్డు ఎల్లంకు సంబంధించిన 230 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి తీసుకొని అతనికి 350 గజాల స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పించి ఇస్తామని స్థల దాత బొడ్డు ఎల్లంతో ఒప్పంద పత్రం రాయించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ పద్మనర్సింలు, కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కెజిబివిని తనిఖీచేసిన గడా అధికారి, మున్సిపల్ చైర్మన్



విద్యార్థులతోకలిసి భోజనం చేస్తున్న గడా అధికారి, మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను శుక్రవారం గడా అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యాలయం ప్రిన్సిపాల్, అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించానలి, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## ప్రమాద బీమాపై అవగాహన కలిగి ఉండాలి

**దుబ్బాక, అగస్ట్ 5, ప్రభాతవార్త:** ప్రజలు ప్రమాద బీమాపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు బీమ చేయించుకోవాలని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఆశలత అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని ఏనగుర్తి గ్రామానికి చెందిన ఇస్తారి భూదయ్య ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. భూదయ్య ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చిట్టాపూర్ శాఖలో ఖాతాదారుడు, ఖాతాదారునికి ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహణ కల్పించడంతో సంవత్సరానికి రూ.1000తో ఎస్‌బీఐలో జనరల్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా చేసుకున్నాడు. ప్రమాద వశాత్తు భూదయ్య మరణించడంతో ఏపీజీవీబీ చిట్టాపూర్ శాఖ వారి సహకారంతో మృతిని భార్య ఇస్తారి నాగమణికి రూ. 20 లక్షల ప్రమాద భీమా చెక్కుని బ్యాంక్ సీనియర్ మేనేజర్ రజాక పాషా, కత్తి శ్రీనివాస్, నోడల్ అధికారి రవి, ఎస్‌బిఐ జనరల్ బిడియం బ్రాంచ్ మేనేజర్ రంజిత్ కుమార్‌లు కలసి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద ఎవరికి ఎలా వస్తుందో చెప్పలేమని, కుటుంబ పెద్ద లేకుంటే కుటుంబం ఆర్థిక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. మనం అకస్మాత్తుగా మృతి చెందిన మన కుటుంబానికి మనం లేని లోటు ప్రమాద భీమా తీరుస్తుందని ఆర్థికంగా కుటుంబ బాగుటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపరి యాదగిరి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి అధ్యయన కేంద్రం సిద్దిపేట నియోజకవర్గం

**సిద్దిపేట రూరల్, అగస్టు 5, ప్రభాతవార్త:**

సిద్దిపేట నియోజకవర్గం ఇతర నియోజకవర్గాల అభివృద్ధికి అధ్యాయన కేంద్రమని..ఇక్కడి అభివృద్ధిని చూసి ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని భద్రాదికొత్తగూడెం జిల్లా బూర్గంపాడ్ మార్కెట్ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం సిద్దిపేట సందర్శించి అభివృద్ది పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి నిదర్శనం సిద్దిపేట అన్నారు. మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి మాకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. సిద్దిపేట ప్రజలకు మంత్రి హరీష్‌రావులాంటి నాయకుడు దొరకడం అదృష్టమన్నారు. మంత్రి హరీష్ రావు చొరవతో సిద్దిపేట అభివృద్ధి దేశానికే మోడల్‌గా నిలుస్తుందన్నారు. సిద్దిపేట సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పట్టణంలోని సమీకృత మార్కెట్, రైతుబజార్, పత్తి మార్కెట్ యార్డు, కోమటిచెరువు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను దగ్గరుండి చూపించి వివరించారు. సిద్దిపేటకు విచ్చేసిన బూర్గంపాడ్ మార్కెట్ కమిటీ సభ్యులను వేణుగోపాల్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సిద్దిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో పాటు బూర్గంపాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, వైస్ చైర్మన్ కొమురం రాంబాబు, బిల్లమ్ సాంబశివరావు, డైరెక్టర్లు బానోతు శ్రీను, పోడియం నరేందర్, సంతోష్‌కుమార్, కనకయ్య, సత్యంరెడ్డి తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న బూర్గుంపాడ్ మార్కెట్ కమిటీ సభ్యులు

### ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎపిడి కౌసల్యాదేవి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిద్దిపేట జిల్లా ఎపిడి కౌసల్యాదేవి అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప, వట్టిపల్లి, జగదేవ్‌పూర్ గ్రామాల్లో పర్యటించి గ్రామీణ క్రీడా ప్రాంగణం, బృహత్ పల్లె ప్రకృతి వనం స్థలాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలు సంరక్షించి రహదారులకు పచ్చని స్వాగత తోరణాలుగా ఎదిగేలా రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, ఉపాధిహామీ ఈసీ చారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బాల్‌లక్ష్మిఅయిలయ్య, రజితరాజేందర్‌రెడ్డి, లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### విఆర్ఎల సమ్మెకు టిపిటిఎఫ్ సంఘీభావం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** 12 రోజులుగా విఆర్ఎలు తమ సమస్యల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తుండగా శుక్రవారం జగదేవ్‌పూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన విఆర్ఎల నిరవధిక సమ్మెలో జగదేవ్‌పూర్ మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు నేతి శంకర్, టిపిటిఎఫ్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ అధ్యక్షుడు మాట్లాడుతూ విఆర్ఎలు లేకపోతే పంచాయతీ వ్యవస్థ నడవదని, గ్రామాల్లో పరిపాలన సక్రమంగా కొనసాగాలంటే ఏ పనికైనా ముందుండేవారు విఆర్ఎలు అని, వారి సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్తయ్య, విఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడు మన్నె శ్రీను, మన్నె సత్యం, బరిగె కనకయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**జగదేవ్‌పూర్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన అక్కారం చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెరాస అధ్యక్షుడు మధు, మాజీ అధ్యక్షుడు నారాయణ, నాయకులు కనకయ్య, సుధాకర్, బాలరాజు, సత్తయ్య, గణేష్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**నర్సాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంటలో గల నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిపాల అవగాహన కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల అంగన్‌వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల జువాలజీ విభాగం అధ్యాపకురాలు హరిత మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు ఆహ్లాదకరంగా, ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఎంతో అవసరమన్నారు. అంతేగాక రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అస్తమా, స్థూలకాయం, షుగర్ వంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని తెలిపారు. తల్లి పాలు ఇవ్వకుంటే తల్లులకు రొమ్ముకాన్సర్ వచ్చే ప్రమాదముంటుందని చెప్పారు.పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు అందించాలని వివరించారు. ఈకార్యక్రమంలోఅంగన్‌వాడి టీచర్, ఆశావర్కర్‌లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### చిల్లర వేషాలు మాని..అభివృద్ధిపై దృష్టి పెట్టు : ప్రసాద్

**వికారాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్‌పై మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. చిల్లర వేషాలు మాని...నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఉద్ఘాటించారు. శుక్రవారం వికారాబాద్‌లో కొండా బాలక్రిష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బంట్వారం మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల నాయకులు పెద్దఎత్తున ప్రసాద్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆనంద్ జిత్తులమారి నక్కలా వ్యవహరిస్తూ కాంగ్రెస్ నాయకులపై టీఆర్ఎస్‌లో ఉన్న యువ నాయకులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రెచ్చగొడితే టీఆర్ఎస్ యువ నాయకులు రెచ్చిపోకుండా మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వ్యవ హరించాలని హితవు పలికారు. ఇద్దరు మాజీ మంత్రులను ఓడగెట్టి గెలిచా నని చౌకబారు కామెంట్లు చేయడం సరికాదని, సింహం..పులి కొట్లాడితే న క్కలా బయటపడ్డావని ఉద్ఘాటించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో శివ సాగర్ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చామని, మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని, 120 కోట్లతో శాటిలైట్ సిటీ కింద అభివృద్ధి చేశా మని గుర్తు చేశారు. చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తీసుకురావాలని సూచించారు. ఇప్పటికైన ఎమ్మెల్యే తీరు మార్చుకొని నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తన జోలికి..పార్టీ జోలికి.. కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మ న్ సత్యనారాయణ, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, మహిపా ల్‌రెడ్డి, వాహిద్‌మియా, కమాల్‌రెడ్డి, నర్సిములు, శాకం రాములు, ఎర్రవల్లి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

### డిఈఓను కలిసిన ఎంఐఎస్‌సి నాయకులు

**కొండపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాకు నూతన విద్యాశాఖ జిల్లా అధికారిగా నంగునూరు మండలానికి చెందిన ఈ. శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమిస్తు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎంఐఎస్‌సి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రావు, జిల్లా అధ్యక్షుడు రాజేష్ డిఈఓను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.

## పేదవారికి ఇల్లు ఇవ్వండి

### డబుల్ బెడ్ రూం ఇల్లు తిరిగి ఇచ్చివేసిన రూప

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణానికి చెందిన కూరేళ్ల రూప తనకు వచ్చిన డబుల్ బెడ్ రూంను తిరిగి ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. తనకు వచ్చిన డబుల్ బెడ్ రూం ఇంటిలో ఉండలేనని తనకు ఉన్న ఒక కుమారుని ఆరోగ్యం బాగలేదని డబుల్ బెడ్ రూం ఇచ్చిన అక్కడ ఉండే పరిస్థితి లేదని అర్హులైన వారిని గుర్తించి వారికి ఇవ్వాలని మంత్రి హరీష్‌రావుకు పట్టా సర్టిఫికెట్లు, ఇంటి తాళం చెవి అప్పగించారు. డబుల్ బెడ్ రూం తిరిగి ఇచ్చిన రూపను మంత్రి హరీష్‌రావు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, మాజీ కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్, దేవాలయ డైరెక్టర్ గుండు రవితేజ పాల్గొన్నారు.

### విఆర్ఎలకు సంఘీభావం తెలిపిన ఉద్యోగులు

**వర్గల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న విఆర్ఎలకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామస్థాయిలో సమాచారం తెలుసుకోవడానికి విఆర్ఎల పాత్ర చాలా కీలకమైనదని, ప్రభుత్వం వారిని గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువతి ఉన్నత చదువులకు చేయూత

**పెద్దేముల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పేద యువతి ఉన్నత చదువులకు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సహకారం అందించారు. పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన సంగని మీనాక్షి ఇంటర్మీడియట్ పూర్తయింది. పేదరికం వల్ల ఉన్నత చదువులు చదవలేకపోయింది. ఇటివలే వాళ్ల నాన్న లాలప్ప గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మురళీక్రిష్ణగౌడ్ ఉన్నత చదువుల కోసం మీనాక్షికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముస్తఫా, టిఆర్ఎస్ యూత్‌ప్రెసిడెంట్ చిన్న సంగమేశ్వర్, కోఆప్షన్ సభ్యులు నసీర్, గ్రామస్థులు టి.శ్రీ నివాస్‌రెడ్డి,పి.ప్రకాష్‌రెడ్డి, మైసు, ఏ.నాగభూషణం, ఏ.వెంకటయ్య, చంద్రయ్యగౌడ్, ఎస్.బాలు, కె,గుండప్ప, చెర్ల రాములు, మంతటి శ్రీను, అబ్రహం, సి.వెంకటయ్య, బి.అంజి, మంగలి క్రిష్ణ, పి.లక్ష్మ య్య, రాఘవేందర్ పాల్గొన్నారు.

### తల్లి పాలతో శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం : సిడిపిఓ రేణుక

**పెద్దేముల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తల్లి పాలతోనే శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని చైతన్యనగర్‌లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ తల్లి పాలలో అధిక పోషకాలు ఉండటంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు తాగించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినీ యోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దశ మ్మ, యాదమ్మ,ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా నడుస్తున్న స్కూల్‌ను మూసివేయించిన ఎబివిపి

**మొయినాబాద్ ఆగస్టు 5, ప్రభాతవార్త :** మొయినాబాద్‌లో అనుమ తులు లేకుండా నడుపుతున్న ప్రయివేట్ పాఠశాలను ఎబివిపి విద్యార్థు లు సీజ్ చేయించారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీచైతన్య స్కూల్ అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అఖిలభారత విద్యార్థి సంఘం నాయకులు రెడ్డిపల్లి శ్రీకాం త్ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ ఆధ్వర్యంలో ఎబివిపి విద్యార్థులతో స్కూల్ వద్దకు వెళ్లి ఎంక్వేరి చేయగా పాఠశాలకు ఎలాంటి అనుమతు లు లేవని తేలింది. వెంటనే పాఠశాలను మూసివేయించారు, ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌నేషనల్ పేరుతో ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలను నడిపిస్తున్నారని శ్రీచైతన్య స్కూలు విద్యాధి కారుల ఆఫీసుకు కూత వేటు దూరంలో ఉన్నా కనీసం పట్టించుకో కుండా మొద్దు నిద్రలో విద్యాధికారులు ఉన్నారని ఆరోపించారు, ఇష్టా నుసారంగా రాష్ట్రం మొత్తం లో నిబంధనలకు విరుద్దంగా వేల పాఠశా లలు ఉన్నాయని వెంటనే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు, నిబంధనలను పాతరేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే కార్పోరేట్ విద్యావ్య వస్థల పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి బట్టువినేయ్, జోన్నాడ శ్రీకాంత్, పాల్గొన్నారు,

### కవి-రచయితను పరామర్శించిన నాయకులు

**బొంరాస్‌పేట్,ఆగస్టు5ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం నాందారపూర్ గ్రామానికి చెందిన కవి,రచయిత మాసని వెంకటయ్య తల్లి మృతి చెందిన విషయం తెలుకున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజ న సంఘం రాష్ట్ర కార్యదర్శి కట్టెల మల్లేషం అధ్వర్యంలో పలువురు నాయకులు అయన ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పడం జరి గింది.ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, కృష్ణ మౌర్య, శ్రీనివాస్, వెంకటే శం,దస్తప్ప, వెంకటయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



దత్తాయ నమ: కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

### వెంకట్రావుపేటలో దత్తాయనమః కార్యక్రమం

**తొగుట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతతోనే మానసిక పునరుత్తేజం కలుగుతుందని తొగుట-రాంపూర్ మదనానంద శారదా క్షేత్ర ప్రధాన అర్చకులు పార్నంది ప్రసాదశర్మ అన్నారు. మండల పరిధిలోని వెంకట్రావుపేటలో మదనానంద శారదా క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీదత్తామ నమఃజప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త బృందం గ్రామంలోని వీధుల్లో జపం చేస్తూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయలను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి మాసం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేలా భక్తులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### హుస్నాబాద్ ఎమ్మెల్యే తర్వగా కోలుకోవాలి



తంగళ్లపల్లిలో ప్రత్యేక పూజల నిర్వహిస్తున్న దృశ్యం

**కోహేడ, అగస్టు 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కరోనా నుంచి త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోహేడ మండల తంగళ్లపల్లి గ్రామంలోని శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయంలో సర్పంచ్ పాము నాగేశ్వరీ శ్రీకాంత్, ఎంపిటిసి కొనే శేఖర్, దేవాలయం చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ పిల్లి సంపత్‌కుమార్‌గౌడ్, రైతు బంధు చైర్మన్ బండమీది రాజమౌళి, గ్రామశాఖ అధ్యక్షులు కొత్తూరి రాజేందర్, వార్డు సభ్యులు ముప్పిడి గోపాల్‌రెడ్డి, టిఅర్ఎస్ నాయకులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చుంచు శ్రీనివాస్, చుక్క సురేష్, మహేందర్, శ్రీనివాస్, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠ



మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో శుక్రవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో ఊరేగించి తదనంతరం ఆలయంలో హోమం నిర్వహించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారులు మాట్లాడుతూ ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని, అదేవిధంగా బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు, ఎంపిటిసి మంజులమహేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు నర్సింహ్మారెడ్డి, తిరుపతిరెడ్డి, దయానంద రెడ్డి, ఎల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అధికారికంగా పాపన్నగౌడ్ జయంతి వేడుకలపట్ల హర్షం

**కొండపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త :** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీచేసినందుకు ఆయనకు రుణపడి ఉంటామని గౌడ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ సంఘం మండల అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న అన్ని గ్రామాల్లోని గౌడ సంఘం నాయకులు పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఎప్పుడూ లేనివిధంగా రూ. 10 లక్షలతో జయంతి వేడుకలు బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. పాపన్నగౌడ్ వారసులుగా పుట్టడం గర్వంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, హరీష్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సర ్పంచ్ అరెపల్లి శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, గున్నల దామోదర్, పెద్దంకుల సురేందర్, పంజల నర్సింలు, తూర్పు శ్రీనివాస్, గున్నల దశరథం, నరేందర్, రమేష్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి

**తొగుట, అగస్టు 5, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా టిఅర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందని పిఎసిఎస్ చైర్మన్ శ్రీ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాన్గల్ పిఎసిఎస్‌లో శుక్రవారం పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత యాసంగి సీజన్‌లో 1179 మంది రైతుల నుంచి 49392 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇందుకు గానూ రూ. 9 కోట్ల 68 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. తొగుట, ఎల్లారెడ్డిపేల గోదాంలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటీ వరకు 6360 యూరియా, వెయ్యి కోరమండల్ బ్యాగులు తెప్పించడం జరిగిందన్నారు. రైతులు సకాలంలో క్రాప్ లోన్లు, ఎల్‌టి రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, డైరెక్టర్లు లింగాల నర్సవ్వ, చెప్యాల నారాయణరెడ్డి, లంబాడి కిష్టు, అల్వాల కృష్ణగౌడ్, జీడిపల్లి అంజయ్య, చిన్న ఎల్లయ్య, పడితం శ్రీనివాస్‌రెడ్డి, చింతమడక శ్రీధర్, సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి

## ఆర్టీసీ మినీ బస్సును ఢీకొట్టిన వ్యాన్

### ముగ్గురికి స్వల్ప గాయలు

**హుస్నాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండు వద్ద క్రేన్‌ను తీసుకెళుతున్న వ్యాన్ ఆర్టీసీ మినీ బస్సును ఢీకొట్టడంతో బోల్తాపడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. హుస్నాబాద్ బస్టాండు నుంచి రామరాం మీదుగా సికింద్రాబాద్ వెళుతున్న ఆర్‌టిసి మినీ బస్సును క్రేన్‌ను తీసుకెళ్తున్న వ్యాన్ ఢీకొట్టండంతో బస్సులో ఉన్న ముగ్గురు ప్రయాణీకులతో పాటు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.




బోల్తా పడిన ఆర్టీసి మినీ బస్సు

## కళాశాలను సందర్శించిన ఏఐటీయుఎఫ్

**జహీరాబాద్(మొగుడంపల్లి), ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్ర మైన మొగుడంపల్లిలోని టిటిడబ్లుయు రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలను శుక్రవారం ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ పవార్ సందర్శించారు. వసతి గృహాన్ని, కళాశాల తరగతులను పరిశీలించి కళాశాల ఇంచార్జితో విద్యార్థుల విషయంపై ఆరా తీశారు. విద్యార్థులతో పలు విషయాలపై చర్చించి ఎదురవుతున్న సమస్యలను అడగితెలుసుకున్నారు. కళాశాల చుట్టూ ప్రహారిగోడను, సిసి కెమెరాలను, తాగు నీటి సమస్యను, పరిష్కరించాలని విద్యార్థులు ఉపాధ్యక్షులు దృష్టికి తెచ్చారు. విద్యార్థులు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని ఇంచార్జిని సూచించినట్లు వినయ్ పవార్ వివరించారు.

## ఘనంగా పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



పోచమ్మతల్లి దేవస్థానంలో పూజలు చేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని 13వ వార్డు గీతనగర్ కాలనీలోని పోచమ్మతల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్బంగా శుక్రవారం దేవస్థానంలో సంగారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోచమ్మతల్లి దీవెనలు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, పోచమ్మతల్లి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అంతకు ముందు నాగేష్ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతా కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, జగదీష్‌బాబు, వివేకానంద కాలనీ అధ్యక్షులు లక్ష్మికాంత్‌రెడ్డి, నా యకులు తిరుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కోహీర్‌లో ఢిల్లీ వసంత్ పాదయాత్ర

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలానికి జయహో జహిరాబాద్ పాదయాత్ర చేరుకుంది. ఢిల్లీ వసంత్ నిర్వహిస్తున్న పాదయాత్ర కోహీర్ పట్టణానికి చేరుకోవడంతో దళిత సంఘం నాయకులు సతీష్, సురేశ్, మోహన్‌లు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పట్టణంలోని ప్రముఖ జ్యోతిష్య పండితులు దక్షిణ మూర్తి దీక్షితులను కలిసి పాదయాత్ర ప్రాముఖ్యతను వివరించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఢిల్లీ వసంత్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పట్టణంలోని హజ్రత్ మౌలానా మొయిజ్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవిన్యూ కార్యాలయా నికి చేరుకుని తహసీల్దార్‌తో సమావేశమై పట్టణంలో తీసుకోవాల్సిన అభివృద్ధి పనులపై వసంత్ వివరించారు.

## రోడ్డుకు అడ్డంగా ఇసుక డంప్.. ఇబ్బందుల్లో ప్రజలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం కొరకు కాంట్రాక్టర్ ఇసుక డంపింగ్ చేశాడని, పనులు చేపట్టకపోవడంతో అక్కడ రోడ్డుపై వేసని ఇసుక రాకపోకలను అండంగా మారిందని అన్నారు. ఇదే విషయాన్ని సంబంధిత అధికారులకు విన్నవించిన పనులు చేపట్టలేదని, అడ్డంగా ఉన్న ఇసుకను పక్కకు జరపలేదని పలువురు స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్థానికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డుపనులు చేపట్టాలని లేదా రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న ఇసుకను తొలగించాలని వారు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**డిఆర్‌డిఏపిడి శ్రీనివాస్**

**అల్లాదుర్గం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి చెందాని డిఆర్‌డిఏపిడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం మండలంలో బ్యాంకు రుణాలు, గ్రామ సంఘాల రుణాలతో కలిపి 10 కొత్త వ్యాపారాలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా పిడి మాట్లాడుతూ బ్యాంకులు, సంఘాల ద్వారా స్వయం సహాయక మహిళ సంఘాలకు రుణాలు అందజేసినట్లు తెలిపారు. రుణాలు పొందిన లబ్ధిదారులు గ్రామాలలో కిరాణా షాపులు, బట్టల దుకాణం, బిర్యానీ సెంటర్ దుకాణాలను పెట్టుకోవడం సంతోషకదాయకమన్నారు. వీటి ద్వారా ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల వారు ఉపాధి పొంది అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. డిఆర్‌డిఏపిడి శ్రీనివాస్‌తో పాటు భీమయ్య, అల్లాదుర్గం ఎంపిపి అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా డిపిఎం మోహన్, మండల ఏటీఎం నాగరాజు, వివిధ గ్రామాల క్లస్టర్ సీసీలు సత్యనారాయణ, బేతయ్య, ఆబిద్, బాబురావు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంతర్‌మంతర్, రాజ్‌భవన్‌ల ముట్టడిలో హత్నూర నాయకులు

**హత్నూర, ఆగస్టు 5, ప్రభాతవార్త:** హత్నూర మండల యూత్ కాంగ్రెస్ యువజన నాయకులు న్యూఢిల్లీలో ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు జంతర్‌మంతర్, రాజ్‌భవన్ లను ముట్టడించారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి దళం శుక్రవారం న్యూఢిల్లీలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ యువజన నాయకులు బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రంలో రాష్ట్రాలలో నిత్యవసర సరుకులు డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు, అగ్నిపత్ అనే పథకాల మీదు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇల్లును కూడా ముట్టడించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల యువజన నాయకులు వరిగుంతం కృష్ణ, మల్లేష్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఆలయానికి భూమిపూజ

**షాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలోని పశువుల ఆసుపత్రి వద్ద గల వేపచెట్టు కొమ్మల మధ్య అమ్మవారి కళ్ల ఆకృతి ప్రత్యక్షమైనందున శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూ దన్‌రెడ్డి తనసొంత డబ్బులతో నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఆరోగ్యానికి బాదాములు బహుమతి

తోబుట్టువుల పరస్పర ప్రేమకు రక్షాబంధన్ ప్రతీక. బహుమతులను ఇచ్చి పుచ్చుకోవడం ద్వారా సంతోషాన్ని వేడుక చేసుకోవడానికి ఇదొక సమయం. అయితే సాధారణ బహుమతుల కన్నా వారి ఆరోగ్యం శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని ఈ రక్షాబంధన్ వేళ మన బంధాన్ని బలో పేత చేసుకుంటూ ఓ బాక్స్ నిండుగా ఆరోగ్యాన్నిచ్చే బాదముల బాక్స్‌ను బహుమతిగా ఇవ్వాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. బాదముల్లో ప్రొటీన్,ఫైబర్, చక్కటి ఫ్యాట్స్, విటమిన్ ఈ, కాల్షియం, మెగ్నీషియం ఇతర పోషకాలు ప్రతి 30 గ్రాముల బాదములతో పాటుగా లభిస్తాయి. పలు పరిశోధనా అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం మధుమేహ నియత్రణలో వ్యాధులు ఇతర ఆరోగ్య సమస్యలకు తగిన పరిష్కారాలను బాదములు అందిచగలవు. అందుకే ఈ రక్షాబంధన్ వేళ బహుమతిగా బాదముల బాక్స్ ఇవ్వాలని న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి అన్నారు.

# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

## టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావ సర, డీజీల్, పెట్రోల్‌లపై ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్, టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డిలు అన్నారు. శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఖేడ్‌లో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌శెట్కార్, సంజీవరెడ్డిలు మాట్లాడుతూ డీజీల్, పెట్రోల్ ,నిత్యవసర ధరలు పెంచడంతో బీద ప్రజలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇటీవల భారీ వర్షాల కు ఇళ్లు కూలి పోయి ఉండటానికి గూడు లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నిరేత్తి నట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌కిషన్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, తాహేర్‌అలీ, హన్మంతు, సాయిలు పటేల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి నిర్మలరెడ్డి మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకు అడ్డగోలుగా పెంచుకుంటూ పోతూ పేదల నడ్డి విరిస్తున్నారని మండిపడ్డారు. పేదలను పట్టిపీడిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మనూర్‌లో..

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** టిపిసిసి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన మనూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహంచారు. టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, పిసిసి సభ్యులు డాక్టర్ సంజీవ్‌రెడ్డిల ఆదేశాలకు అనుగుణంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావుపాటిల్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ బిల్లులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నాయకులు బైండ్ల నారాయణ, పండిరిరావు,నింగప్ప పాటిల్‌ర బస్వ రాజ్, విజయ్‌కుమార్, రాములు, రాజు, రవిగౌడ్, రఘు రాంపాటిల్, జైరాజ్, తుకారాం, శ్రీను పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** టిపిసిసి పిలుపు మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి ఆదేశాలకు అనుగుణంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డిఓ కార్యాలయంలో మెమోరండంను అందించారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, మొహ్మద్ మక్సూద్ ఆహ్మద్, ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, నాయకులు గోపాల్, రాములు, నర్సింలు, మల్లారెడ్డి, ఇమాం పటేల్, నరేష్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, మొహ్మద్ మోయిజ్, అక్బర్ హుస్సేన్, సుభాష్‌రెడ్డి, నయిమ్ ఆహ్మద్, నసూరుల్లా ఖాన్, మల్లికార్జున్, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జహీర్, బబ్లూ, నరేశ్, పవన్, కన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు మాట్లాడుతూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవ్‌పాటిల్, మాజీ సర్పంచ్ పూదులాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న సురేష్‌శెట్కార్, సంజీవరెడ్డి తదితరులు



తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



ఆర్‌డిఓ ఆఫీసులో వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



నాగల్‌గిద్దలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



సరస్వతీ శిశుమందిర్‌లో వరలక్ష్మి వ్రతం దృశ్యం

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

**నారాయణఖేడ్, ఆగస్టు 5 ప్రభతవార్త:** శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మివ్రతం కార్యక్రమం నారాయణఖేడ్‌లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం కోండాపూర్ మహారాజ్ శ్రీ సంగ్రామ్ మహారాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోండాపూర్ సంగ్రామ్ మహారాజ్ చేతుల మీదుగా పాఠశాలలో నిర్వహించిన బహుమతులను గెలుపొందిన విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూర్‌లో..

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మంలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మహిళలు భక్తి శ్రద్దలతో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలకు మహిళలు తమ పిల్లాపాలతో చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



పూజలందుకుంటున్న వరలక్ష్మీ

### కందిలో ...

**కంది, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామంలోని శ్రీ సరస్వతి శిషు మందిర్ పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మీ పూజలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విమల వీరేశం పూజలకు హాజరై ప్రత్యేకంగా పూజా కార్య క్రమాలు నిర్వహించారు.

## 7 నుంచి కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 5, ప్రభాతవార్త:** దళితుల సమస్యల పరిష్కారం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు ఆగస్టు 7 నుండి సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జరుగుతున్నాయని, ఈ మహాసభల నిర్వహణ కోసం శుక్రవారం నాడు ఫుడ్ కమిటీ, ట్రాన్స్‌పోర్ట్ అంకాభినేషన్, డెకరేషన్, వాలంటీర్స్, మెడికలన, మీడియా వంటి 7 రకాల సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశామని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి అతిమేల మాణిక్యం తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగష్టు 7న సంగారెడ్డిలో నీలిందు కవాతు ప్రదర్శన-బహిరంగసభ జరుగనుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా కేరళ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు రాధాకృష్ణన్‌తో పాటు జాతీయ, సమావేశంలో సంఘం అధ్యక్షుడు అశోక్, నాయకులు సుభాష్, ప్రభాకర్, శివకుమార్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**గుమ్మడిదల, ఆగస్టు 5, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర వహించే కార్యకర్తలకు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఎల్లప్పుడు అండగా ఉంటారని గుమ్మడిదల జడ్పీటీసీ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల నల్లవల్లి గ్రామానికి చెందిన సయ్యద్ రిజ్వాన్ అనే టీఆర్ఎస్ కార్యకర్త గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇట్టి విషయం మండల ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు అందించిన సమాచారంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డితో 30 వేలు ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. అనంతరం గుమ్మడిదల గ్రామానికి చెందిన దాసరి పెంటయ్య ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోమడుగు శంకర్, గుమ్మడిదల జిల్లా టీఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, రవీందర్ ఎండి ఫయాజ్ షరీఫ్, సత్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్**

**పటాన్‌చెరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 22 నెలల క్రితం అసెంబ్లీలో వీఆర్ఏలకు పీఆర్‌సీని అమలు చేస్తామని, దీని ద్వారా ప్రభుత్వానికి 240 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని, ప్రతి వీఆర్ఏకు జీతాలు పెంచుతామని గతంలో ప్రకటించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 23 వేల మంది వీఆర్ఏల కుటుంబాలను రోడ్డు మీద చేసే పని చేస్తున్నారని అన్నారు. సమ్మె 12వ రోజుకు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్ల ఉపాధ్యక్షులు బి నాగేశ్వరావు, వీఆంఏల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, రవి, జ్యోతి, సంపత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఝరాసంగంలో..

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్ అధ్వర్యంలో నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శంకర్‌పాటిల్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రుద్రప్పపాటిల్, నాయకులు నరేష్, కుమార్, రాజ్‌కుమార్, అమృత్, పెంటయ్య, సోహెల్, బాలన్న, శివన్న, ఇస్మాయిల్‌సాబ్, నవాజ్‌రెడ్డి, నబీపటేల్, నిజాంపటేల్, బండప్ప, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు గూలాబీ పూలు

**కంది, ఆగస్టు 5, ప్రభాతవార్త:** విఆర్ఏలు చేస్తున్న నివరధిక సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరుకుంది. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ దీక్షకు మద్దతు ప్రకటించాలని వినతి చేస్తూ విఆర్ఏలు గులాబీ పూలను అందచేశారు. విఆర్ఏల వినతి విన్న ఉపాధ్యాయులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని హామి చేసినట్లు విఆర్ఏలు ప్రకటించారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** విఆర్ఏలు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరుకుంది. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి మజ్లిస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. మజ్లిస్ జహీరాబాద్ అధ్యక్షులు అత్తర్ ఆహ్మద్ మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్త కార్యదర్శి అమీర్ బిన్ అబ్దుల్లా, నాయకులు అయూబ్, రషీద్, ముష్సిన్, రమీమ్, అసద్‌ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటపై రైతులకు అగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారుల దృశ్యం

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలని తుమ్నూర్ గ్రామంలోని గ్రామ సేవ కేంద్రంలో వ్యవసాయ అధికారులు, భవిష్య భారత్ వారి ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంట సాగుపై శుక్రవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పత్తిపంటను ఆశించే వివిధ రకాల కీటకాల గురించి, వాటి నివారణ గురించి వివరించారు. పత్తి పంట సాగులో ఆయా దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటుగా గల పత్తి పంట సాగుతువున్న పొలానికి వెళ్లి రైతులకు ప్రత్యక్షంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఇఓ సాయికిరణ్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వరర్లు, చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ధర్నా

**కంగ్టి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కంగ్టి మండలంలో శుక్రవారం నాడు నిత్యవసరాల సరకులు పెంచడంతో ఏఐసీసీ పిలుపు మేరకు శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది. మోడీ హటావో, దేస్ బచావో, కేసీఆర్ హటావో, రాష్ట్రకో బచావో... అనే నినాదాలతో కంగ్టి మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కంగ్టి పీఏసీఎస్ చైర్మన్ డి మారుతిరెడ్డి మాట్లాడుతూ పెంచినటువాంటి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివరాథోడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో విఫలం అయ్యారని, ప్రతి నిత్యవసర సరుకులకు జీఎస్టీ రేట్లు, రవాణా, విద్యుత్ ఛార్జీలు పెంచి సమాన్యులకు నడ్డివిరుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. గతంలో చేసినటువంటి వాగ్దానాలు మరిచి, దోపిడి దొంగలలాగా దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులకు రోడ్డుపాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కంగ్టి ఏఎస్ఐ ఈశ్వర్, పోలీస్ సిబ్బందితో కలిసి ఈ ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కంగ్టి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుర్తె చందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంజలిగోపాల్, మహిపతి, పీఏసీఎస్ డైరెక్టర్ కుపేందర్‌రెడ్డి, మారతిరావు, యువజన నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లొండే నర్సింలు, కలేసాయి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, మెంబర్ పాండు, ఉప్పరి పాండు, బి సంతోష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మోహరం వేడుకలు

**కొల్చారం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కొల్చారం గ్రామంలో మోహారం వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అషోర్ ఖానాల్లో పీర్లను ప్రతిష్టించారు. గ్రామంలోని పెద్దపీర్లు హుసేని, అలాగే ఇమామే ఖాసిం పీర్లను, దూది పీర్లను ప్రతిష్టించారు. ఈ నెల 9వ తేదీన ఉదయం గ్రామంలోని పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. అదే రోజు గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. అంతరం సాయంత్రం గ్రామ కూడలివద్ద పెద్ద ఎత్తున జాతర జరుగు తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు నసిరోద్దిన్ మాట్లాడుతూ గత ఎన్నో యేండ్లనుండి తమ తండ్రులు, తాతల ఆనావాయితీగా పీర్లను ప్రతిష్టిస్తున్నామన్నారు.

## మహిళ అదృశ్యం

**మేడ్చల్, ఆగస్టు 5. ప్రభాతవార్త :** ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌లోని వెంకట్రామయ్య కాలనీకి చెందిన హరిక (22) శుక్రవారం ఉదయం మండలంలోని డబిల్ పూర్ గ్రామానికని ఇంటినుంచి బయలుదేరి వెళ్లింది. కాని ఆమె సాయంత్రం వరకు కూడ డబిల్‌పూర్‌కుచేరుకోలేదు. దీంతో ఆమె కోసం వెతికినా ఆచూకి లభించకపోవడంతో కుటుంబసభ్యులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**కీసర, ఆగస్టు5, ప్రభాతవార్త:**
ఈతకు వెళ్లి విద్యార్ధి మృతి చెందిన సంఘటన శుక్రవారం కీసర మండలంలో చోటుచేసుకుంది. కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కీసర గ్రామానికి చెందిన మణికంఠ (14) కీసర ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి వన్నిగూడ గ్రామంలోని ఒక క్వారీ గుంతలో సరదాగా ఈతకు వెళ్లాడు. స్నేహితులతో కలిసి క్వారీ గుంతలో దిగిన మణికంఠ ఈత రాక పోవడంతో మునిగిపోతుండటంతో స్నేహితులు కాపాడే ప్రయత్నం చేయగా లాభం లేకుండా పోయింది. దీంతో మణికంఠ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### సెంటర్ ఫ్రెష్ కొత్త ప్రచార కార్యక్రమం ప్రారంభం

తాజా శ్వాస విశ్వాసంలో యువత సంస్కృతిని పునర్నిర్వ చించటానికి సెంటర్‌ఫ్రెష్ ఐకానిక్ బ్రాండ్ ముందుందని పెర్ఫెట్టి వాన్ మెల్లె ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ రామకృష్ణ తెలిపారు. సెంటర్‌ఫ్రెష్ దాదాపు మూడు దశాబ్దాలుగా తాజాదనంకి పర్యాయపదంగా ఉందన్నారు. బ్రాండ్ సందర్భానుసారమైన స్నిప్పెట్‌లు యువతకు సాపేక్షంగా ప్రతినిధ్వనించే కథనాలతో తాజా శ్వాస విశ్వాసాన్ని అందించిందన్నారు. ఫ్రెష్‌బీట్‌డే (ఆగస్టు 6వ తేదీ)ని పురస్కరించుకుని మొదటితేదీలతో వచ్చేఒత్తిడిని ఎలా అధిగమించాలన్న కాన్సెప్ట్‌తో రోహిత్సరాఫ్, ఆలయ. ఎఫ్‌లతో కొత్త డిజిటల్ ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు.

# పాతరగడ్డితో రైతులకు పలు ప్రయోజనాలు

## కృషి విజ్ఞాన కేంద్రం పశుసంరక్షణ శాస్త్రవేత్త మిథున్

**న్యాల్‌కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పాతర గడ్డిలో రైతులు పలు ప్రయోజనాలు పొందగలుగుతారని కృషి విజ్ఞాన కేంద్రం పశుసంరక్షణ శాస్త్రవేత్త మిథున్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రేజంతల్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శక్షణా కార్యక్రమం నిర్వహించారు. రేజింతల్ క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు హాజరైన సందర్భంగా శాస్త్రవేత్త మిథున్ మాట్లాడుతూ పాతర గడ్డిని తయారు చేసుకునే విధానాన్ని, వినియోగించే తీరుపై వివరించారు. 3 నుంచి 4 వారాల్లో పాతర గడ్డిని తయారు చేసుకునే అవకాశం ఉందని, పశువులకు 60 శాతం వరకు గడ్డిగా మరో 40 శాతం దాణాగా వినియోగించుకోవచ్చని వివరించారు. మూగజీవాలకు వానాకాలంలో వచ్చే గొంతువాపు, జబ్బవాపు, పొదుగువాపు, గాలికుంట వ్యాది లక్షాణాలను వివరిస్తూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మేకలు, గొర్రెలకు సోకే చిటుకు వ్యాధి గురించి వివరించారు. ఉద్యాన వన పంటలపై, తీగజాతి కూరగాయల కోసం పెండాల్స్ వేసుకోవాలని కేవికె ఉద్యానవన శాస్త్రవేత్త శైలజ సూచించారు. కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త ఎన్ స్నేహలత వానాకాల పంటల్లో వచ్చే పురుగుల గురించి వివరిస్తూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య మాట్లాడుతూ పిఎం కిషాన్‌లో ఈకేవైసి చేసుకోని రైతులకు మునుముందు వచ్చే డబ్బులు వారి ఖాతాలో పడవని సూచించారు. రైతులు వెంటనే ఈకేవైసిని చేసుకోవాలని సూచిం చారు. రేజింతల్ సర్పంచన కుత్బోద్దిన్, ఏఇఓ సన్నిత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.